మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 19 ఫిబ్రవరి 2024 

# రసాభాసగా పాఠశాల భవన ప్రారంభోత్సవం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ నియోజకవర్గం తాడూరు మండల పరిధిలోని సిర్స వాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం ఆదివారం జరిగినట్లుగా చెబుతున్న ప్రారంభోత్సవ కార్యక్రమం రసాభాసగా మారింది. ఒకే రోజు గంట తేడాతో శంకుస్థాపన శిలాఫలకం వద్ద మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి ఎంపీపీ ప్రారంభోత్సవం చేసినట్లు సీన్ క్రియేట్ చేసి వెళ్లారు. అనంతరం అక్కడికి వచ్చిన తాజా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అప్పటికే ప్రారంభించిన విషయం తెలిసి నూతనంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించకుండానే వెనుతిరిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసి వెళ్లడం, దానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యక్ష సాక్షులు కావటం కూడా వివాదాస్పదమైంది. మాజీ ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసినట్లుగా డ్రామా నిర్వహించి వెళ్లిన తర్వాత అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈఓ ను ఈ విషయంలో నిలదీశారు . ప్రోటోకాల్ ఉల్లంఘించారని

మిగతా 2లో



### పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా : డీఈఓ గోవిందరాజులు

ఆదివారం సిర్సవాడ పాఠశాల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కె.రాజేష్ రెడ్డిని, భవన నిర్మాణ దాత ఎం.జే.ఆర్. ట్రస్ట్ అధ్యకుడు మాజీ ఎం.ఎల్.ఏ. మర్రిజనార్ధన్ రెడ్డినీ, ప్రజాప్రతినిధులు అందరినీ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించడం జరిగిందని నాగర్‌కర్నూల్ డిఈఓ గోవిందరాజులు వెల్లడించారు. ఎం.జే.ఆర్. ట్రస్ట్ అధ్యకుడు మాజీ ఎం.ఎల్.ఏ. మర్రి జనార్దన్ రెడ్డి తన అనుచరులతో ముందుగానే వచ్చి ప్రధానోపాధ్యాయుడు వద్దని వారించినప్పటికీ వినిపించుకోకుండా వెంట స్వయంగా తెచ్చుకున్న రిబ్బన్‌ను పాఠశాలగేట్‌కి కట్టి ప్రారంభం చేయడం జరిగిందన్నారు. లోపలికి వచ్చి శంకుస్థాపన శిలాఫలకాన్ని (2022 సం.నికి సంబధించినది) ప్రారంభించారని తెలిపారు. అనంతరం ఎం.ఎల్.ఏ. కె.రాజేష్ రెడ్డి వచ్చినపుడు గ్రామస్తులు విషయమును ఆయనకు తెలుపగా వెంటనే ప్రధానోపాధ్యాయుడు ఎంఎల్ఏ లతో చర్చించి ఎం.జే.ఆర్. ట్రస్ట్ అధ్యక్షుడు. మాజీ ఎం.ఎల్.ఏ. మర్రి జనార్ధన్ రెడ్డి ఆయన అనుచరులు ముందుగానే వచ్చి ప్రోటోకాల్ ను ఉల్లంఘించి రిబ్బన్ కటింగ్ కార్యక్రమం చేసినందున ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని డీఈఓ గోవిందరాజులు మీడియా సమావేశం వెల్లడించారు. తదుపరిప్రారంభో త్సవ కార్యక్రమ తేదీని తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# క్రీడలతో ఆరోగ్యం

## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్‌న్యూస్:** డ్రాగన్ శోటోఖాన్ కరాటేడు ఇండియా క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్ ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్టులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మక్తల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని బెల్ట్ టెస్టులను ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు ఎల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ, మెరూన్, బ్రౌన్, బ్లాక్ బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చిన్నారులు ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే తప్పక నేర్చుకోవాలని, ఆత్మ రక్షణకే కాకుండా కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. డ్రాగన్ శోటోఖాన్ కరాటే డు ఇండియా క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్ దాదాపు 30వేల మంది చిన్నారులకు కరాటేలో శిక్షణ ఇచ్చారని, దాదాపుగా ఏడుకుపైగా రాష్ట్రాల్లో క్లబ్ సేవలు విస్తరించి ఉన్నాయని,

మిగతా 2లో


## మన్నెంకొండ బ్రహ్మోత్సవాలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

## - ఈనెల 19 నుంచి 27 వరకు బ్రహ్మోత్సవాలు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** ఆపదమొక్కులవాడు.. అనాద రక్షకుడు.. కోరినకోరికలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా శ్రీ మన్నెంకొండ వెంకటేశ్వర స్వామి విరాజిల్లుతున్నాడు. ఈనెల 19 నుంచి ప్రతి ఏటా మాదిరిగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి మార్చ్ 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు. నిర్వహించేందుకు దేవాలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేసింది. భక్తుల కోరికలు తీర్చే దైవంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి విరాజిల్లుతున్నాడు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో రాయచూర్ రహదారి పక్కనే మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొలువుతీరాడు. రాష్ట్రంలోనే అతిపెద్ద జాతరగా మన్నెంకొండ పేరుగాంచింది. అయితే జాతర వేళ జిల్లా ప్రజలే కాకుండా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరానున్నారు. ప్రధానంగా పల్లె ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు దాసంగాల పేరిట సమర్పిస్తారు. కర్ణాటక, నారాయణపేట మక్తల్ ప్రాంతాల భక్తులు ప్రత్యేకంగా ఎడ్లబండ్లపై తరలివచ్చి ఇక్కడ రెండు మూడు రోజులు గడుపుతారు. ప్రతియేట జాతరకు వేలాదిమంది తమ పిల్లాపాపలతో తరలివస్తారు.



**ఆలయ విశిష్టత...** కొండగుహలో ఉలి ముట్టని రాతి గుండు పై స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి వెలిశాడు. సుమారు 600 ఏళ్ల చరిత్ర గల ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది.



2లో

# జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

## - హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత ఎస్పి కార్యాలయం వెనకాల మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ లో జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా మున్నూరు కాపు నూతన కార్యవర్గం అధ్యక్షులుగా జీ. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా యన్. శ్రీనివాస్ రెడ్డిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే కు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సమక్షంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి మాకు ఈ అవకాశం కల్పించిన కుల బంధువులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు మాపై నమ్మకం ఉంచి ఏ విధంగా అయితే ఈ అవకాశాన్ని కల్పించారో.. అదేవిధంగా మా వంతు మున్నూరుకాపు సంఘ

2లో

## అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

స్వామి దర్శనార్థం వెళ్తుంటే గొప్ప అనుభూతి కలుగుతుంది. తవ్వని కోనేరు ఇక్కడ ప్రత్యేకత. ఈ పుణ్యక్షేత్రంలో అలహరి వంశస్థులు వంశపారంపర్యంగా పూజలు నిర్వహిస్తూ దేవాలయ బాగోగులను చూస్తున్నారు దేవాదాయ శాఖ పర్యవేక్షణలో మన్నెంకొండ ఆలయం కొనసాగుతుంది ఆలయ చైర్మన్ మాత్రం అలహరి వంశస్థులు కొనసాగుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలహరి శివయ్య అనంతయ్య కేశవయ్య రంగయ్య వెంకటయ్య పాపయ్య వెంకటస్వామి నారాయణస్వామి ప్రస్తుతం అదే వంశానికి చెందిన అలహరి మధుసూదన్‌కుమార్‌వంశపారంపర్య చైర్మన్గా కొనసాగుతున్నారు. దేవాలయానికి వస్తున్న భక్తులకు తగిన ఏర్పాట్లు కల్పించడం కాకుండా దేవుడు పేరు మీద ఉన్న భూముల ను కాపాడుతూ దేవాలయ భూముల్లో తోట పండ్ల మొక్కలు పెంచుతున్నారు.

**నేటి నుంచి బ్రహ్మోత్సవాలు...**

ఈనెల 19 నుంచి మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి అశేషంగా తరలి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు కల్పించారు. మొదటిరోజు హెూమాలు కలశ పూజ సాంప్రదాయ పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నారు ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవాన్ని ఈనెల 24వ తేదీన రాత్రి వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు స్నానమాచరించేందుకు కోనేరులో ప్రత్యేకంగా స్నాన గదులను ఏర్పాటు చేశారు. భక్తులకు వసతి గదులను ఏర్పాటు చేశారు. జాతర నేపథ్యంలో చిరు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు.. భక్తుల సౌకర్యార్థం మహబూబ్నగర్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రత్యేకంగా బస్సులను నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అలాగే పారిశుద్ధ కమిటీ ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపడుతుంది పోలీసులు శాంతి భద్రత చర్యలు చేపట్టారు.

**అన్ని ఏర్పాట్లు కల్పించాం..**

బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేపట్టినట్లు ఆలయ చైర్మన్ మధుసూదన్ కుమార్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలిరానున్న భక్తుల కోసం బారికెడ్లను నిర్మించామని, వరుసగా వచ్చి ప్రశాంతంగా దైవదర్శనం చేసుకోవా లని భక్తులను కోరారు. దేవాలయ పాలకమండలి కొత్తగా ఏర్పడిందని, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, పాలకమండలి సభ్యుల సలహాలతో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. వారు తెలిపారు.

## రసాభాసగా పాఠశాల భవన ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, డిఈవోను సస్పెండ్ చేయాలని నినాదాలు ఇచ్చారు. డీఈఓ ను అక్కడి నుండి తమ రక్షణలో పోలీసులు బయటకు తీసుకువెళ్లారు. ఈ పాఠశాల నూతన భవనం మాజీ ఎమ్మెల్యే మర్రికి చెందిన ఎంజీఆర్ ట్రస్టు నిధుల ద్వారా నిర్మించారు. ఇందులో ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ కూడా ఉందంటున్నారు. ఏది ఏమైనా భవనం నిర్మించిన దాతలకు తగిన మర్యాద ఇవ్వాల్సిందే కానీ ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకంలో అధికారికంగా పేర్కొన్నట్లు ఎమ్మెల్యే ప్రారంభించాల్సి ఉండగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటబెట్టుకుని వచ్చి పాత శిలాఫలకం మరోసారి తెరిచి ప్రారంభించినట్లు ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా మారింది.

## క్రీడలతో ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)



చాలా గొప్ప విషయమని అన్నారు. అంతకుముందు క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువా, గజమాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్, చీఫ్ ఎక్జామినర్ అంబ్రేశ్, మాస్టర్లు సలీం, అంజన్ ప్రసాద్, విజయ్ క్రిష్ణ, శేఖర్, వెంకటేష్, నేతలు కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్,ఎ.రవి కుమార్, బి.వెంకటేశ్, మందుల నరేందర్, ఫయాజ్, శ్రీనివాస్, కల్లూరి గోవర్ధన్, నర్సింహ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంటుంది

## - యువ జాగృతి ఫౌండేషన్ మధుసూదన్ రెడ్డి
## - ప్రముఖ వ్యక్త వికాస నిపుణులు సైకాలజిస్ట్ డి. శ్రీనివాస్





**నర్వ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద స్ఫూర్తితో %ణతీ. ఛాజీ% అబ్దుల్ కలాం గారి ఆలోచనలకు అనుగుణంగా శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కల్వల గ్రామంలో యువ జాగృతి ఫౌండేషన్ విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వ్యక్తుతా వికాసం తర్వాత ఉన్నత విద్యా ఉపాది అవకాశలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో, విద్యాలో అత్యంత వెనుకబడిన ప్రాతం నారాయణపేట్ జిల్లా, సర్వ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కాల్వల్ మరియు అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు, పబ్లిక్ పరీక్షలను ఎదురుకోవడం ఎలా, పరీక్షలు అంటే ఎలా భయం పోగుట్టు కోవాలి ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యా ఉపాది అవకాశలకై, పదోతరగతి తర్వాత ఎలాంటి కోర్సులనులి ఎంపిక చేసుకోవాలో ఎలాంటి కోర్సుల ద్వారా ఉద్యోగ ఉపాది అవకాశాలు మేండుగా ఉంటాయె? పదో తరగతి తర్వాత అందుబాటులో ఉండే కోర్సులు, వాటిలో చేరడం వల్ల కలిగే లాభ, నష్టాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాల్వల్ తోపాటు, సర్వ మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో చదువుచున్న 450 మంది 10వ తరగతి విద్యార్థులకు, పబ్లిక్ పరీక్షలను ఎదురుకోవడం ఎలా, పరీక్షలు అంటే భయం ఎలా పోగోట్టు కోవాలి ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యా ఉపాది అవకాశలకై, ముఖ్యంగా ప్రస్తుత పోటి ప్రపంచ0లో గ్రామీణ ప్రాంతలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగలలో ముందు ఉండాలంటె మంచి లక్ష్యం కలిగి ఉండి, ఎలాంటి ఉన్నత విద్యాను అభ్యసించాలి అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగింది. వీటితో పాటు విద్యార్థులకు కేరియర్ గైడెన్స్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలో యువ జాగృతి ఫౌండేషన్ ప్రతినిధులు బాలస్వామి బాలకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కల్వాల్ ప్రధానోపాధ్యాయులు %వీస% బషీర్ అహ్మద్ వారి ఉపాధ్యాయ బృదం. %గ్గానూ% వడ్డేమాన్, పూర్వ విద్యార్థి, సమాజ సేవకులు దండు వెంకటేష్, సర్వ మండలం వివిధ %గ్గానూ% పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3

## - జడ్పీ చైర్మన్ సరిత తిప్పతయ్య , ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్





**గద్వాల మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా. జోగులంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది ఫైనల్ మ్యాచ్ కు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కోసం జడ్పీ చైర్మన్ సరిత తిప్పతయ్య , ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శంకర్ %ఆ×% పర్వెస్ మహబూబ్ నగర్ %ఆ×% మధ్యలో మ్యాచ్లో మహబూబ్నగర్ ఎలెవన్ గెలవడం జరిగినది. అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న వారు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్ల రెడ్డి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు క్రీడాభిమానులు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)



అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్తులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను కృషి చేస్తామని తెలిపారు. అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా జోగులాంబ గద్వాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కార్యవర్గం సభ్యులకు ఎన్నికైన ప్రతి ఒక్కరికి నా హార్దిక శుభాకాంక్షలు. నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘ సభ్యులు ఏ విధంగా అయితే మీ మీద నమ్మకం ఉంచి అవకాశాన్ని కల్పించారో.. అదేవిధంగా సంఘ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. మున్నూరు కాపు సోదరులు భవిష్యత్తులో వారికి కూడా రాజకీయంగా ఎదిగే విధంగా నా వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. నా గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, పిఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ ,గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, బజారి, భాస్కర్, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరినాట్ల కాలిబాటపై రైతులకు అవగాహన



వరి నాట్లు వేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థినిలు

**తెలకపల్లిమేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ రావేప్ విద్యార్థులు ఆదివారం గ్రామ రైతులకు వరి పంట పొలాల్లో వరి నాట్ల కాలిబాటపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినీలు మాట్లాడుతూ వరిలో కాలిబాట రెండు మీటర్ల దూరానికి 30 సెంటీమీటర్ల కాలిబాటలు వదులుకోవాలని వాటి ద్వారా పైర్లకు వేరుకు గాలి వెలుతురు బాగా తగలడంతో పాటు పంటకు సుడిదోమ నివారణ జరిగి వరిలో అంతర కృషి పనులు చేయడానికి వీలవుతుందని తద్వారా పంట బాగా పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు ద్వారకామయి, విశ్వతేజ, అనుజ, శ్వేత, సుభద్ర రైతులు పాల్గొన్నారు.

## అమెరికన్ బ్లడ్ బ్యాంక్ సందర్శించిన రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అమెరికన్ రెడ్ క్రాస్ ఆహ్వానం మేరకు అమెరికాలో పర్యటిస్తున్న జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి నేడు అట్లాంటా లోని అమెరికన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నీ సందర్శించారు, అమెరికాలో ఉన్న ప్రపంచ స్థాయి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నీ సందర్శించి అక్కడ బ్లడ్ బ్యాంక్‌లో ఉపయోగిస్తున్న సాంకేతికతను మరియు అదునూతన పద్దతులను అమెరికన్ రెడ్ క్రాస్ సభ్యులతో తెలుసుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ ను ఆధునిక సాంకేతికతతో త్వరలో ప్రారంభించేందుకు సిద్దం చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఎస్ఐని సన్మానించిన మాల మహానాడు జిల్లా నాయకులు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పి మహేందర్ ను ఆదివారం మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించుటకు పోలీసులు నిర్వహిస్తున్న విధులకు ఆటంకం కలగకుండా అన్ని వర్గాల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న జెట్టి వెంకటేష్ జిల్లా కన్వీనర్ మబ్బు మల్లేష్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు చింత రవి జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డి భగవంతు సీనియర్ నాయకులు అంతయ్య మల్లేష్, కృష్ణయ్య బాలకృష్ణ అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలంపాడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ను ప్రైవేట్ పనులకు ఉపయోగం

- గత నాలుగు రోజుల నుండి ప్రైవేటు పనులకు ఉపయోగిస్తున్న సిబ్బంది
- గుట్టు చప్పుడు కాకుండా పనులకు ప్రైవేటు స్థలంలో నిలిచిన గ్రామపంచాయతీ ట్రాక్టర్






**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ సొమ్మును పరలోపాలు కొల్లగొట్టినట్లు తాము ఆడింది ఆట పాడింది పాటగా గతంలో పరిపాలించిన మాజీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు గుత్తందారులకు పనులు చేసి సొమ్మును స్వాహా చేసుకున్నట్లు ఆరోపణలు వెలువెత్తాయి. మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను గత నాలుగు రోజుల నుండి ప్రైవేటు పొలం యజమాని పొలానికి నీటి ట్యాంకు ద్వారా అట్టి ట్రాక్టర్లు వాడుకుంటున్నారని గ్రామంలో చర్చ జరుగుతుంది. గ్రామపంచాయతీకి చెందిన కిందిస్థాయి సిబ్బంది గత నాలుగు రోజుల నుండి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను 5 ఎకరాల పొలంలో ఓ యజమానికి సంబంధించిన పనులకు ఉపయోగించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచుల పాలన అయిపోయిన కూడా తామే పెత్తనం చేస్తున్నామని మాజీలు గ్రామపంచాయతీ సిబ్బందితో పనులను చాకచాకంగా ఉపయోగంలోకి తెచ్చుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పాలన పెట్టిన కూడా ఇంకా మాజీ సర్పంచ్ల పాలన కొనసాగడం ఏమిటని గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ వీటిపై విచారణ జరిపి ప్రభుత్వ గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ను ఓ ప్రైవేటు యజమాని పొలం కు ఎలా ఉపయోగిస్తారు అని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ర్యాలంపాడు గ్రామానికి చెందిన స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ మంజులను వివరణ కోరగా సోమవారం రోజు గ్రామానికి వెళ్లి విచారణ చేపడతానని తెలిపారు.

# సజావుగా న్యాయవాదుల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్ :** న్యాయవాదుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం వరకు ఉత్కంఠ భరితంగా కొనసాగిన ఈ ఎన్నికల్లో మొత్తం 544 ఓట్లకు గాను 331 ఓట్లు నమోదు అయ్యాయి. మొత్తం 11 మంది డైరెక్టర్లకు గాను ఆనంద్ రావుకు 269 కరుణాకర్ గౌడ్కు 237 చంద్రమౌళి కి 228 పురుషోత్తం రావుకు 220 రోహిణి అయ్యగారు కు 178 సతీష్ కుమార్ కు 168 గోపాల్ యాదవ్ కు 162 మహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాన్ కు 151 శ్రీరాంకుమార్కు 148 ఓట్లు వచ్చాయి ఫలితాలను ఎన్నికల అధికారి సంపత్ కుమార్ సాయంత్రం ప్రకటించారు. డైరెక్టర్లుగా గెలిచిన అభ్యర్థులకు న్యాయవాదులు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మాజీ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు పూలమాలల, శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి కార్యదర్శి రామ్నాథ్ గౌడ్ మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అనంతరెడ్డి, మనోహర్, రవి ప్రకాష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# బడుగుల బాంధవుడు భాగ్యరెడ్డివర్మ

## - ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపి దేశవ్యాప్తంగా అంబేద్కర్ లా దళితహక్కుల కోసం, దళితుల అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేసి, అనేకపోరాటాలను చేసిన వ్యక్తి బడుగుల బాంధవుడు భాగ్యరెడ్డివర్మ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బడుగుల బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ 85వ వర్ధంతి వేడుకలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణలో జోగిని, దేవదాసి, బశ్విని వ్యవస్థ బాల్య వివాహాలు వ్యతిరేకిస్తూ అంటరానితనం వంటిదురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించాడని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని, బ్రాహ్మణీయ వ్యవస్థపై అగ్ర కుల వ్యవస్థ పై అనేక పోరాటాలు చేసి ఆది ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేసి ఆర్యసమాజం బ్రహ్మ సమాజంలో కార్యకర్తగా పనిచేస్తూ భాగ్యనగర్ పత్రిక ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డివర్మ స్ఫూర్తితో దళిత బహుజనులు అందరూ అనేక పోరాటాలు చేయాలని కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా హక్కుల సాధన కోసం పోరాడాలని అందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు , ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ, యుటిఎఫ్ జిల్లా నాయకులు వెంకటేష్, రాంబాబు, తిమ్మప్ప, జిల్లా దళిత సంఘం నాయకుడు పానుగంటి యేసఫ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, నాయకులు సత్యం చారి, గంగాధర చారి, నాగరాజు చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసిన నారాయణ రిటైర్డ్ టీచర్



**నారాయణపేట మేజర్‌న్యూస్ :** పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత స్థితికి చేరుకుంటారని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య పిల్లలకు సూచించారు సుభాష్ రోడ్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో గుట్ట మీది నారాయణ రిటైర్డ్ టీచర్ తన సొంత ఖర్చులతో ఆ వీధి పిల్లలకు ఆదివారం టెన్త్, ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్స్, పెన్నులను పంపిణీ చేశారు ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో ఉపాధ్యాయులు శేషప్ప, కే జనార్ధన్ విద్యార్థులకు ముఖ్య సూచనలు చేస్తూ సమాచార దీపిక విద్య కోర్సులు బుక్లెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోనంగేరి హనుమంతు, కాకర్ల భీమయ్య, వకీల్ ప్రశాంత్, నారాయణ, లక్ష్మీకాంత్, కొండోళ్ళ శ్రీనివాస్ హనుమంతు, రవి, కె తిమ్మప్ప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బోల శంకరుడికి అభిషేకం చేసిన - శివస్వాములు



ధరూర్ మేజర్‌న్యూస్: మండలకేంద్రంలోనిశ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మన్నాపురం రూప సంపత్ కుమార్ దంపతులు శివస్వాములతో కలిసి బోలో శంకరుడైన శివుడికి పంచామృతాలతో, పండ్ల రసాలతో, విభూదితో ఇలా రకరకాల అభిషేకాలు నిర్వహించారు. దీంతో శివ నామస్మరణంతో మార్మోగాయి అనంతరం మధ్యాహ్నం శివస్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం (భిక్ష) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న (గురుస్వామి), దర్శల్లి, ధరూర్ రవి, సీతారాములు, గోపిరెడ్డి, కంసాలి రవి, చిన్న కిష్టన్న,బక్ర రవి,గవ్వల సీతారాములు,జోలు కిష్టన్న,చాకలి పరుశ, సాయి, మున్నా, ఈశ్వర్, బరాస ఆంజనేయులు,మలరాజు,ఎరుకలి సవారన్న తదితరులు ఉన్నారు

## కౌకుంట్ల క్రికెట్ టీమ్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందచేసిన ప్రముఖ సామాజికవేత్త




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆల రఘుపతి రెడ్డి, ఆల శశివర్ధన్ రెడ్డి ల జ్ఞాపకార్థం, దేవరకద్ర ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా కౌకుంట్ల క్రికెట్ టీం క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేసిన ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్. క్రికెట్ ప్రీమియం లీగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేత టీషర్ట్స్ లను అందజేశారు. అదేవిధంగా క్రికెట్ ప్రీమియం లీగ్ క్రీడాకారులకు 13 రోజుల గాను అల్పాహారం అందజేస్తున్న అల్పాహారం దాత షేక్ అబ్దుల్ జాంగిర్. జాంగిర్‌కు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, పిఎసిఎస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి, పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, రాజోలి రామకృష్ణ, గాండ్ల శ్రీకాంత్,దేవరకద్ర మరియు కౌకుంట్ల మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆల







**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆల రఘుపతి రెడ్డి. మరియు,ఆల శశివర్ధన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం సందర్భంగా దేవరకద్ర ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్. ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆదివారం నాడు పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. అనంతరం. మ్యాచ్‌ను ప్రారంభించి కాసేపు బ్యాటింగ్ చేసరు. అనంతరం ప్రతి ఒక్కరికి బ్యాడ్మింటలకు క్రీడాకారులకు చేతిలో చేయి కలిపి టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు. కౌకుంట్ల మండల సీనియర్ నాయకులు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో పాటు చదువులో రాణించాలి : ఎస్.ఎఫ్.ఐ

### - ఎస్ఎస్‌సి టాలెంట్ టెస్ట్ విజయవంతం



**మగబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అదివారం ఎస్ఎస్సి మోడల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ,ప్రశ్న పత్రం ప్రవేట్ జూనియర్ కళాశాల యూనియన్ జిల్లా అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశామని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు. టాలెంట్‌టెస్ట్ రెండు సెంటర్లలో ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 3245 మంది విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాల్గొన్నరని తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 10,000 రెండో బహుమతి 5000 మూడో బహుమతి 3000 మరియు షీల్డ్ ఇస్తామని తెలియజేశారు. దానితోపాటు ప్రతి పాఠశాలకు మొదటి మరియు రెండో బహుమతి అందజేస్తామని అన్నారు. నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధోశక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని,విజ్ఞాన వంతులుగా,మేధావులుగా తయ్యారవలని ఆయన తెలిపారు.విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు,అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలని సమాజాన్ని అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం,వారి సమస్యలపై పోరాడటమే కాకుండా టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారిలోని భయాన్ని తీసేసి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నరని ఆయన అన్నారు అలాగే జిల్లా వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, తెలిపారు. ఈ పరీక్షకు విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు ,ఈశ్వర్ ,శ్రీనాథ్, రాధిక ,రమాదేవి ,తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడి, ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక




**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గము ఎన్నిక సమావేశం నిర్వహించారు. టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి ఎన్నికల అబ్జర్వర్‌గా %ఖీ×% ట్రెజరర్ పి.అచ్యుత్ రెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అడ్వకేట్ శరత్ చంద్ర వ్యవహరించారు. ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మూడవసారి ముఠా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీహరి మరియు టెక్నికల్ చైర్మన్‌గా వెంకటస్వామి, టెక్నికల్ డైరెక్టర్‌లుగా మల్లికార్జున్ గౌడ్, రామాంజనేయులు, కోశాధికారిగా సంతోష్, తెలంగాణ స్టేట్ ఆఫీస్ సెక్రటరీగా రాజ్ కుమార్‌లతో పాటు కార్యదర్శులను, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైక్వందో కోచ్ లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవ రోజు ధర్నా చేస్తున్న ముంపు బాధితుడు





**రేవల్లి మేజర్ న్యూస్ :** బండరాయిపాకుల గ్రామంలో ముంపు బాధిత యువకుడు సుకుమార్ రెడ్డి చేస్తున్న దీక్ష మూడవ రోజు కు చేరుకుంది ,కానీ అధికారుల నుండి ఎలాంటి సరియైన స్పందన రాకపోవడంతో ఆదివారం కూడా కొనసాగించాడు, అతనికి గ్రామస్తులు కూడా మద్దతు తెలిపారు.అతని తో కలిసి వాళు కూడా ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదట గ్రామపంచాయతీలో సీ ఫామ్ ను మాయం చేసిన వారి మీద ఎంక్వయిరీ చేయాలి అని.2019 సంవత్సరంలో తన పేరు మీద రిలీజ్ అయిన అమౌంటు12,54,000 రూపాయలు నాలుగు సంవత్సరాలుగా బాధితునికి వెయ్యలేదు ఎందుకు, ఎన్నిసార్లు తిరిగినప్పటికి అమౌంట్ రావడం లేదు అధికారులు వివరించాలి అని డిమాండు చేస్తున్నారు.సుకుమార్ మాట్లాడుతూ శనివారం స్థానిక తహాశీల్దార్ లక్ష్మీదేవి దీక్ష వద్దకు వచ్చి ధర్నా విరమించాలని,రావాల్సిన సౌకర్యాలు,డబ్బులు అన్ని వారంలో వచ్చే విధంగా చూస్తానని చెప్పగా ,తను అధికారుల నుండి మూడు సంవత్సరాలు గా ఇవే వక్ధనలు ఇచ్చారు అని ఇప్పటి కూడా సమస్య తీరలేదు ,కావున ఈసారి తన సమస్యలు తిరి డబ్బులు జమ అయ్యే వరకు ధర్నా చేస్తానని చెప్పాను అని దానికి తహాశీల్దార్ లక్ష్మీదేవి సోమవారం మళ్ళీ చర్చిస్తామని అన్నారు అని చెప్పాడు.

## వెట్టి చాకిరీ లేని సమాజానికై కృషి చేయాలి

### - కళాజాత ప్రదర్శన ద్వారా అవగాహన



**లింగాల, మేజర్ న్యూస్:** అధిక శ్రమ దోపిడీని నిర్మూలిస్తూ వెట్టి చాకిరి లేని సమాజానికై ప్రతి ఒక్కరూ ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ సంస్థ కో ఆర్డినేటర్లు మహేష్ జయప్రకాష్ అన్నారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అనుబంధంగా నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి విమోచనపై కళాజాత బృందం ఆట పాటల ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమాన్ని లింగాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వెట్టి చాకిరి, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణకు పాల్పడడం చట్ట రీత్యా నేరమని వివరిస్తూ వీటి నిర్మూలన పై రాష్ట్రవ్యాప్తంగా సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో కళాజాత బృందం ఆటపాటల ద్వారా ప్రజల చైతన్య పరుస్తున్నట్లు వెల్లడించారు. గుంపు మేస్త్రీలు అడ్వాన్స్ రూపంలో డబ్బులు చెల్లించి అవగాహన లేని కూలీలను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి వెట్టి చాకిరితో వారి జీవితాలు ఆగం చేస్తున్నారని వాపోయారు. వెట్టి చాకిరి బారి నుండి కూలీలను రక్షిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నాలను ప్రతి ఒక్కరు చేయాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 ప్రకారం వెట్టి చాకిరి చేయించుకుంటున్న వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం కిరణ్ కుమార్, నాగమ్మ, లింగయ్య బృందం కళా ప్రదర్శన అందరిని అలరించాయి.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాల్పేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన సబీనా బేగం మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూ డి మెగా రెడ్డి పంపించిన ఐదువేల రూపాయలను కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన సబీనా బేగం మృతి చెందిన విషయాన్ని రేవల్లి గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో 5000 రూపాయలను పంపించగా అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి మెడికల్ రాజు డీలర్ రాములు పర్వతాలు రాంరెడ్డి విష్ణు సాగర్ పెదరాములు హెటల్ రాములు మధు నాగ శేషు విష్ణు వెంకటయ్య రామస్వామి తదితరులున్నారు

## అభినందనలు తెలియజేసిన సంకపురం రాముడు




**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పులబొకేతో స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేసిన అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకపురం రాముడు. ఈ సందర్భంగా సంకపురం రాముడు మాట్లాడుతూ మనకు మన మండలం కు సేవలు అందించడానికి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ కు అన్నివిధాలుగా సహకరించి అయిజలో శాంతిభద్రతలకు ఆటంకం లేకుండా ఉండాలి అని మండల ప్రజలకు తెలిపారు.

# బీసీల కుల గణన కల సాకారం

### - రాచాల యుగంధర్ గౌడ్ - సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కులగణన కోసం బీసీలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, బీసీలు గత 93 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారం అయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందడుగు వేసి బడుగులకు బటసారిగా నిలిచారని బీసీ పొలిటికల్ జెఏసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ సమగ్ర కుల గణన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అసెంబ్లీ ఎదురుగా వున్న గన్ పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంద్భరంగా రాచాల మాట్లాడుతూ దేశ ప్రధాని బీసీ కులస్తుడై ఉండి కుడా బీసీలను పట్టించుకున్న పాపన పోలేదని ఆయన విమర్శించారు. 2014 లో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఆ లెక్కలు వెల్లడించకపోవటమే గాక, స్థానిక సంస్థలు, పంచాయతి రాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను తగ్గించి, రాజకీయంగా అణచివేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగానే రాష్ట్రంలో కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేసిందని కొనియాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన మొదటి రోజే ప్రగతి భవన్ కు పేరు మార్చి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టడమే గాక, బీసీ విద్యార్థులు చదువులో ముందుకు రావాలని ప్రతి నియోజకవర్గంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసేలా చర్యలు ప్రారంభించడం చూస్తుంటే బిసిల పట్ల తనకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని, బీసీలు విద్య , ఉద్యోగ,సామాజిక, ఆర్థిక, రంగాల్లో వెనకబడ్డారని, కుల గణనతో న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర సర్కారు బీసీల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ నాయుడు కార్తిక్, అనిల్ కుమార్, సాయి, సైదులు, రవి కుమార్, భాస్కర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మార్షల్ ఆర్ట్స్ లోరాణించాలి

### - ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

### - జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు





**పాలమూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, సిరిచిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ రాఘవేంద్రకుమార్ అన్నారు. స్థానిక అప్పన్నపల్లిలోని కమ్యూనిటీహాల్ లో ఆదివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటేడూ ఇండియా మహబూబ్నగర్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ మాస్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గంజి ఆంజనేయులు, డాక్టర్ రాఘవేంద్రకుమార్ విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. చిన్నారులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ ఫౌండర్ జి.క్రిష్ణయ్య, చైర్మన్ రవికుమార్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలను పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ జీకే షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 63 మంది విద్యార్థులు పాల్గొనగా కన్ఫర్మేషన్ బ్లాక్ బెల్ట్‌ను ఎం.భూపేష్ గౌడ్ సాదించగా, ప్రొవిజనల్ బ్లాక్ బెల్ట్ లను తిమ్మప్ప, జయవంత్, ఐశ్వర్య, హరిణి, గౌతం, నిషాంత్, వినయ్ కుమార్, అభినవ్, రాంచరణ్, నవతేజ, సాయినందు పొందినట్లు తెలిపారు. అదే విధంగా ఎల్లో బెల్టు 11 మంది, ఆరెంజ్ బెల్టు 9 మంది, బ్లూబెల్టు 7, మెరూన్‌బెల్టు 11, బ్రౌన్‌బెల్టు 13 మంది సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి కృషితోనే ఐఎన్టీయూసీకి గుర్తింపు

### - జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్

### - ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



**పాలమూరు మేజర్‌న్యూస్ :** కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి అహర్నిశలు కృషి చేయడం వల్లనే ఐఎన్టీయూసీకి జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందని ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ:కార్యాలయంలో ఆదివారం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ 'సందర్భంగా రాములుయాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాములుయాదవ్ మాట్లాడుతూ సంజీవరెడ్డి కృషి వల్లే ప్రపంచంలోనే ఐఎన్టీయూసీకి ప్రత్యేకంగా గుర్తింపు రావడం జరిగిందన్నారు. సంజీవరెడ్డి దేశంలోని కార్మిక వర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం" చేస్తున్నట్లు తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఐఎన్టీయూసీ ను జిల్లాలో బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఎస్ డబ్ల్యూయూ రాష్ట్ర నాయకులు విజయ్ బాబు, డి.శ్రీనివాసులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బీఎస్.జయపాల్, ప్రమోద్ కుమార్, జీవరాజు, ఆటో యూనియన్ నాయకులు బాబుమియా, మహేష్ కుమార్, ఆంజనేయులుగౌడ్, రవి, రమేష్, శ్రీనునాయక్, బాష, శీనయ్య, శ్రీకాంత్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు హెల్మెట్ బహుకరణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పెళ్లి వేడుకల సందర్భంగా నూతన వధూవరులకు కానుకగా ప్రేమ్ టైలర్ యజమాని నానమోని మన్యం హెల్మెట్ అందజేశారు. ఆదివారం వనపర్తి మండలం కాశీం నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్ కుమారుడు పెళ్లి (రాజేష్, శ్రావణి) సందర్భంగా వధూవరులు సుఖ సంతోషాలతో ఉండాలని బహుమతిగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ ను నిషేధం చేయడమే లక్ష్యంగా ప్రేమ్ టైలర్ పేరు మీదుగా తయారు చేసిన గన్ని బ్యాగులను పెళ్లికి వచ్చిన వారికి ఇచ్చి అవగాహన కల్పించారు. నానమోని మన్యం మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ నిర్లక్ష్యంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగడంతో పెద్ద ఎత్తున తల భాగానికి గాయాలు కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలా జరగడంతో వారి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చి వారి కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోతుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ టైలర్ మన్యం స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో నేడు ఉదయం 10:00 నుండి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహెూన్నతమైన కార్యక్రమం ఉన్నది ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో జరుగు ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే ఇట్టి కార్యక్రమానికి మీరు కూడా తప్పకుండా వచ్చి పాల్గొనగలరని విజ్ఞప్తి ముఖ్యంగా ఇట్టి కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులకు మరియు అన్ని వర్గాల నాయకులకు అన్ని కులమతస్తులకు ఆహ్వానించడం జరిగినది కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆరెకటికే సంఘం డి మోతిలాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలు మాత్రమే ఉన్నటువంటి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలు ఇప్పుడు మా గ్రామంలో ఇంతటి మహెూన్నతమైన కార్యక్రమం మా గ్రామానికి మొట్టమొదటిసారిగా తెలంగాణ గ్రామీణంలో వెలుస్తున్న శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఇట్టి మహెూన్నతమైన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ఉప్పేరు గ్రామానికి మా ఆరెకటికే కుల బంధువులు ఈ గౌరవం దక్కడం మాకు అదృష్టంగా భావిస్తున్నాం అని ఆరెకట్కే సంఘము మోతిలాల్ అన్నారు.

## మాగనూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎండి. అబ్దుల్ ఖాదర్



**మాగనూరు మేజర్‌న్యూస్:** మాగనూరు మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎండి అబ్దుల్ ఖాదర్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్ఐగా విధులు నిర్వహించిన మల్లేష్ నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ ఎండి .అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా నిర్ణయాలు తీసుకుంటామని మండల ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని అన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించాలి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని, రైతులు ,విలేకరి చావుకు కారమైన కేంద్ర హెూం మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రివర్గం నుంచి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసిన సందర్భంగా చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న సందర్భంలో సంఘాలకు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని, రైతులకు కంపెనీ వ్యవసాయం వస్తే నష్టం కలుగుతుందని దానిని అమలు చేయకుండా చూడాలని, రైతులకు బోరుబావులకు రైతులు వాడే కరెంటుకు మీటర్లు పెట్టవద్దని, రైతు ఉద్యమంలో చనిపోయిన వారికి వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, గతంలో బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతు సంఘాలతో చర్చలు జరపాలని, ఢిల్లీకి వస్తున్న రైతులను కేంద్ర బిజెపి ప్రభుత్వం పోలీసులతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తే రైతు ఆగ్రహానికి 2024 సంవత్సరం జరిగే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసింహ నారాయణ వెంకట్ రాములు బాలయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసింహ, నారాయణ, వెంకట్ రాములు, బాలయ్య ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు



**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లిన ఆనంద్‌కుమార్ గౌడ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేకనిధులు కేటాయించాలని సీఎంని కోరారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందిచారు. మున్సిపల్ ఛైర్మన్ వెంట వైస్ ఛైర్మన్ షబ్బీర్‌ఆలీ, పలువురు కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సిములు, ఎండి.ఖాజాపాషా, షేక్ ఉమర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, ఎం.సురేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఆదివారం మహబూబ్‌నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎంని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యే







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణములో జరిగిన పలు శుభ కార్యాలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ హాజరయ్యారు. బి.ఆర్. యస్ నాయకులు పురుషోత్తం రెడ్డి అన్న కుమారుని వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ప్రముఖ సాహితీవేత్త నారయణ రెడ్డి మనమరాలి పుట్టుచీర కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి హాజరై ఆశీర్వదించారు. అనంతరం బి.ఆర్. యస్ నాయకులు జోగు శాంతన్న గృహ ప్రవేశానికి నిరంజన్ రెడ్డి ,రావుల చంద్రశేఖరరెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి ఉత్సాహపరిచారు. వీరి వెంట వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, రాజకీయ శిక్షణ కన్వీనర్ కోళ్ల వెంకటేష్, గంధం బాలపీరు, ఉంగ్లం తిరుమల్, సయ్యద్ జమీల్ , సదుర్ల రమేష్, ఎం.డి.గౌస్, నందిమల్ల రమేష్, కిషోర్ కుమార్ రెడ్డి, గొర్రెల పెంపకందారుల డైరెక్టర్ చంద్రయ్య, మండల నాయకులు వెంకట్ రావు , మాణిక్యం, పెబ్బేరు రాజశేఖర్, మండ్ల కురుమూర్తి, సిరివాటి శంకర్, యాదయ్య సాగర్, కొత్తకోట బాలయ్య తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ ఉదయ్ శంకర్ మృతి బాధాకరం

## టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి రాఘవేందర్





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః జర్నలిస్టు ఉదయ్ శంకర్ మృతి బాధాకరమని టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి, సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి రాఘవేందర్ అన్నారు. చౌడాపూర్ మండల సూర్య దినపత్రిక జర్నలిస్టు ఉదయ్ శంకర్ హార్ట్ ఎటాక్ మరణించడంతో ఆదివారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం సూర్య దినపత్రిక జిల్లా రిపోర్టర్స్ ఆధ్వర్యంలో 11,500 రూపాయలను, అదేవిధంగా టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ రంగంలో ఉదయ శంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్, అశోక్, సుధాకర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశానుసారం ఆర్థిక సాయం అందజేత

గుండెపోటుతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ ఉదయ్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని టియుడబ్జేఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి రాఘవేందర్ తెలియజేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మండల తహసిల్దార్ ప్రభులుకు తెలియజేయడంతో తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ లింగప్పతో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జుంటుపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు విజయ్ కుమార్



యాలాల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః యాలాల మండలం:పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు రామచందర్,యాలాల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అశలప్ప కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ పృథ్వీరాజ్ గౌడ్,చాకలి శ్రీనివాస్,మంగలి నర్సిములు, రాములు,బుడ్డెం అంజిలప్ప, తెలుగు రమేష్ జుంటుపల్లి పైలట్ గోస్సై మల్లప్ప,ర్యాలపేట ఎల్లప్ప,అంబప గ్రామస్తులుబిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గాంధీభవన్ లో వికారాబాద్ జెడ్పిచైర్ పర్సన్ సునీతమ్మ అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆమెను జుంటుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా పరిషత్ నిధులనుండి గ్రామ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి శేఖర్ రెడ్డి పుత్రుడు విష్ణువర్ధన్ రెడ్డి వివాహ వేడుకలు పాల్గొని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి,రఘు శ్రీనివాస్,బల్ రెడ్డి, జావేదు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 17): మండలంలోని వెంకటాపూర్‌లో ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము డైరక్టర్ కందుల కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భద్రారెడ్డి హాజరు కాగా ప్రత్యేకంగా తయారు చేయించిన 70 కిలోల కేక్‌ను ఆయన కేక్‌కట్ చే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ప్రతాప్‌సింగారంలోని ఆయన నివాసంలో నిర్వహించగా, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ పాల్గొని సుధీర్‌రెడ్డికి తలపాగ పెట్టి, గదను బహుకరించి శాలువాతో సన్మానించి కేక్‌కట్ చేయించారు.

## బీసీల 93 ఏళ్ల కలను నెరవేర్చిన దార్శనికుడు రేవంత్ రెడ్డి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కులగణన కోసం బీసీలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, బీసీలు గత 93 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారం అయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందడుగు వేసి బడుగులకు బటసారిగా నిలిచారని బీసీ పొలిటికల్ జెఎసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్కులోని అమరవీరుల స్థూపం ఎదుట బీసీ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## గురుకుల పాఠశాలలో ఉద్యోగం సాధించిన యువకుడు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బి.మల్లేశ్ గురుకుల పాఠశాలలో పీడీ (ఫిజికల్ డైరెక్టర్) ఉద్యోగం సాధించాడు. మల్లేశ్ ఉస్మానియా యూనివర్సిటీ సీపీజీ ఈటీ–2020లో యంపీ ఈడీ 16వ ర్యాంకు సాధించాడు. ఈ క్రమంలో గురుకుల పాఠశాలల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడగా పరీక్ష రాశాడు. ఇటీవలే విడుదలైన పరీక్షా ఫలితాల్లో గురుకుల పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రాజ్ తదితరులు మల్లేశ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః యాలాల్ మండల కేంద్రంలో ఆదివారం హోటల్ సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుని కలిసిన మండల్ సోషల్ మీడియా కోఆర్డినేట్ శంకర్ నాయక్



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామనికి చెందిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాలనీలో తెలంగాణ ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇన్చార్జి తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల మండల్ సోషల్ మీడియా కోఆర్డినేట్ శంకర్ నాయక్ తదితరులు కలిశారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): మండలంలోని ప్రతాప్‌సింగారంలో జరిగిన మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సల్మాన్‌ఖాన్ పాల్గొని సుధీర్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి, కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధి హామీ సిసి రోడ్ల పనులు నాణ్యతకు తిలోదకాలు

### - పట్టించుకోని పంచాయతీ రాజ్ ఏఇ



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో మండలంలో వివిధ గ్రామాలలో గత వారం రోజుల నుండి సిసి రోడ్ల పనులు జోరుగాకొనసాగుతున్నాయి కనీసం సంబధిత అధికారులు రోడ్డు కు వాడుతున్న ఇసుక నాణ్యత ఉందా? సిమెంటు ఎంత వాడుతున్నారు అది క్వాలిటీ ఉందా లేదా అనే విషయాలు చూడాల్సిన పంచాయతీ శాఖ అధికారులు మామూళ్ల కూ అలవాటు పడి అవని తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బలమైన ఆరోపణలు వెలువెత్తుతున్నావి కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రతి గ్రామంలో రోడ్లు వేస్తున్నారు వేసిన కొన్ని నెలలకే బిటాలు వారిపోతున్నయి ఇప్పటికైనా అధికారులు ఆయ గ్రామాల వేస్తున్న సీసీ రోడ్లను దగ్గరుండి క్వాలిటీ పరిశీలించిన తర్వాతనే వేస్తే బాగుంటుందని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## బిసి కులగణన ఓ చారిత్రాత్మక ఘట్టం

### - బీసీ విద్యార్థి సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్



**గండీడ్ మేజర్ న్యూస్:** అసెంబ్లీ లో బిసి కులగణన అంశం పై ఏకగ్రీవ తీర్మానం చేయడం ఓ చరిత్రాత్మక ఘట్టమని, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతివ్వడం శుభ శూచక మని బిసి విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ పులే స్ఫూర్తితో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ అణగారిన కులాల అభ్యున్నతికి ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ లను తెచ్చారన్నారు.అదే స్ఫూర్తితో బిసి కులగణన అంశం అసెంబ్లిలో ఏకగ్రీవ తీర్మానం కావడం బిసి లు చేసుకున్న అదృష్టమని,బిసిల పోరాట పలితంగా రాహుల్ గాంధీ హామీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన చేపట్టడానికి అసెంబ్లీలో తీర్మానం చేయడం బిసిలపై తమకున్న ప్రేమను చాటారాన్నారు.దామాషా ప్రకారం సంచార జాతులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.పార్టీలలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దేశంలోనే బిసి కులగనన చేపడుతున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి బిసిలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంతో కాలంగా బిసి కుల సంఘాలు చేసిన పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ఫలితం దక్కిందన్నారు.

# ప్రధానమంత్రి 136 సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం

### - గద్వాల జిల్లా కేంద్రం నుండి 400 మంది రామ మందిరం దర్శనానికి భారతీయ జనతా పార్టీ అవకాశం కల్పించారు - విశ్వకర్మ యోజన స్కీం కింద 18 రకాల చేతి వృతుల సంక్షేమ పథకాలు

### - జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి





**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలో డికె. బంగ్లాలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవ దాస్ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ యోజన స్కీం కింద 18 రకాల చేతి వృతుల వారుఅప్లై చేసుకున్న వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారో అవగాహన కల్పించారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 136 సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టారని అవి ప్రతి ఒక్కరు సద్వినియోపరుచుకోవాలని అన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలను తక్కువ చూపు చూసిందని కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలో 27మంది ఓబీసీలకు మంత్రి స్థానం కల్పించాలని అన్నారు. దేశంలో పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం ఆలోచించే నాయకుడు ప్రధానమంత్రి ఆరని కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం ఇచ్చారని ఫ్రీ వ్యాక్సిన్ అందజేసి ఎన్నో దేశాలకు ఎగుమతి చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ 2017లో గుడిసెలేని ఇల్లు చూడాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేశారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకున్నామని భారతీయ జనతా పార్టీ తరఫున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నుండి 400 మంది రామ మందిరం దర్శనానికి భారతీయ జనతా పార్టీ అవకాశం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, ప్రెసిడెంట్ డబ్బులేటి నరసింహ, బి సి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా మీడియా ఇంచార్జ్ చిత్తారి కిరణ్ తదితరులు ఉన్నారు.

## నూతన మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్నా దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఅర్





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండలం బస్వాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకునటువంటి మసీద్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆదివారం నాడు ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి హాజీరై ముస్లిం సోదరులను కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసరు. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జీఎంఅర్‌ను పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్వాపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. మండల అధ్యక్షులు అంజలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి అన్నిరకాలుగా సహకరిస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌తో పాటు మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లు ముఖ్యమంత్రిని వారి నివాసం లో కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రికి ప్రతికౌన్సిలర్‌ను పరిచయం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఇన్నాళ్లు అభివృద్ధికి దూరం అయ్యింది అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలను చేసేందుకు కృషి చేయాలి అని ఆయన కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కి, వైస్ చైర్మన్ గా ఎన్నికైన షబ్బీర్ అహ్మద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని పార్టీలకు అతీతంగా అన్ని రకాల అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు . ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్

**గద్వాల జిల్లా :** కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**